# కాంగ్రెస్ అంటే కరువు బీఆర్ఎస్ అంటే భరోసా

**ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి చామకూర మల్లారెడ్డి**

**పాల్గొన్న శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్**

మేడ్చల్, నవంబర్7(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అంటే కరువు అని.. బీఆర్ఎస్ అంటే భరోసా అని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్ వెంటే తాము ఉంటామని ముదిరాజ్‌లు స్పష్టం చేయడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్‌లతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. రాజకీయాల్లో బీసీలు రాణించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లను అమలు చేసిందని తెలిపారు. ఎండాకాలంలో నీళ్లతో నిండిన చెరువులను కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ చూడలేదని మంత్రి అన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ అభివృద్ధికి జలాశయాలు నిర్మించి కాలువల ద్వారా చెరువులను నింపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిండిన చెరువులలో ముదిరాజ్‌లు చేపల పెంపకం చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించడమే కాకుండా చేపలను ఎగుమతి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ చేప పిల్లలను ముదిరాజ్‌లకు అందజేస్తున్నదని చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని.. అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.



ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

**మంత్రి మల్లారెడ్డికి ముదిరాజ్‌ల సంఘీభావం..**

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డికి ముదిరాజ్ సంఘం సభ్యులు సంఘీభావం ప్రకటించారు. సీఎం కేసీఆర్‌కు మద్దతు ఇచ్చి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, జిల్లా ముదిరాజ్ సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు జగన్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ ముదిరాజ్, ముదిరాజ్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సంఘం ప్రతినిధులు, ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు మద్దతు తెలుపడం అభినందనీయం

**శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్**



ముదిరాజ్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపడం అభినందనీయమని శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. తనను, బడుగుల లింగయ్య యాదవ్‌ను రాజ్యసభకు పంపించడం అంటే ఆషామాషి కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారి ఆరోపణలను పట్టించుకోవద్దని బండ ప్రకాశ్ ముదిరాజ్‌లకు సూచించారు. ముదిరాజ్‌లకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్‌ను గుర్తు పెట్టుకోవాలన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## 60 ఏండ్ల సమస్యలు.. తొమ్మిదిన్నరేండ్లలో పరిష్కారం



ప్రచారంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మంగళ హారతి పడుతున్న స్థానికులు

బేగంపేట్, నవంబర్ 7: అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బేగంపేట్ ప్రజల కష్టాలను ఏనాడూ పట్టించుకోలేదని.. తొమ్మిదిన్నరేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం బేగంపేట్‌లో ముంపు సమస్యను పరిష్కరించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి మయూరి మార్గ్, ప్రకాశ్‌నగర్, మాతాజీ నగర్, శ్యామలాల్‌లో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నాలా సమస్య పరిష్కారానికి సీఎం కేసీఆర్ సహకారంతో ఎనభై శాతం సమస్యను పరిష్కరించామని తెలిపారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మిగిలిన సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని బేగంపేట్ డివిజన్ వాసులకు అందేలా కృషి చేశామని పేర్కొన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలతో వస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీహరి, డివిజన్ అధ్యక్షుడు సురేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేశ్, సీ సత్యనారాయణ, ప్రవీన్, రమేశ్, యాదగిరిగౌడ్, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం: విప్ గాంధీ




బీఆర్ఎస్‌లో చేరిన వడ్డెర సంఘం నేతలతో విప్ గాంధీ, కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్

మియాపూర్, నవంబర్ 7 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని విప్ అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేశామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న నమ్మకంతో మరోసారి ప్రజలు ఆశీర్వదించబోతున్నారని చెప్పారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన వడ్డెర సంఘం ప్రతినిధులు డివిజన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు జిల్లా గణేశ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారని, వాటి కొనసాగింపునకు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విప్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, అనీల్, గణేశ్, యాదగిరి, కొండయ్య , మహేశ్, ఈదయ్య, శ్రీను, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు



రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ప్రచారం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

రామంతపూర్, నవంబర్ 7 : కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మార్నింగ్ వాకర్స్, ఎన్ఎస్ఎస్, యోగా, మెడిటేషన్ చేసే వారిని ఆత్మీయంగా పలుకరించి, ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీచారి, పసుల ప్రభాకర్‌రెడ్డి, సర్వబాబు యాదవ్, ముస్తాక్, సోమిరెడ్డి,పి.రవీందర్‌రెడ్డి, పి. నాగేశ్, కాలేరు జై నవీన్, బాల్‌రాజ్ యాదవ్, కైలాసపతి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే



మైలార్‌దేవ్‌పల్లిలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న పల్లెచెరువు దళిత బస్తీ వాసులు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 7: అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పల్లెచెరువు దళిత బస్తీకి చెందిన నాయకులు, ప్రజలు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు వక్రభాష్యం చెబుతూ బీజేపీ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధం జగదీశ్, హరిచరణ్, ప్రభు, యాదయ్య, రాంబాబు, శ్రీనివాస్, ఎస్.ఆనంద్, సాయిచరణ్, అనిల్, మహేంద్ర, అర్జున్, శివ, అశోక్, బాలరాజ్, అరుణ్, జైరాజ్, భాస్కర్, సుభాష్, కిషన్ పాల్గొన్నారు.

## సంక్షేమం వైపే ప్రజలు

**ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్**



బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్,నవంబర్ 7: పదేండ్లుగా పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రేమ్‌నగర్‌లో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఇప్పటికే సుమారు 60 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్.. మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరిన్ని పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, నాయకులు ఎంఎస్.రెడ్డి, మెట్టు రాజు, ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారు?

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట, నవంబర్ 7: బీజేపీలో ఎవరూ లేనట్టు జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తికి కిషన్‌రెడ్డి టికెట్ కేటాయించారని.. ఈ విషయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని జైస్వాల్ గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం గోల్నాక డివిజన్ కార్పెంటర్స్ అసోసియేషన్ (ఫెవికాల్ చాంపియన్ క్లబ్) ప్రతినిధులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తితో కలిసి కిషన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రచారంలో పాల్గొంటారో ఆలోచించుకోవాలన్నారు.



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు